మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...





Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :112 | శనివారం 22 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఎర్రర్ కారణంగా..

# టెర్రర్‌ను చూపిస్తున్నారు

## : హరీశ్‌రావు



ఇవాళ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఒకేఒక్క ఎర్రర్ కారణంగా.. టెర్రర్‌ను చవిచూపిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనపై ప్రశ్నిస్తున్న వారి పట్ల ప్రభుత్వం అత్యంత దారుణంగా ప్రవర్తిస్తూ, జైళ్ల పాలు చేస్తుందని మండిపడ్డారు. అడుగడుగునా అణచివేతలు ఉన్నాయన్నారు హరీశ్‌రావు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

రాహుల్ గాంధీ మొహబ్బత్ క దుకాన్ అని దేశం అంతా తిరుగుతున్నడు. రేవంత్ పాలన నఫ్రత్ కా మకాన్ గా మారింది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తదంటే జనం ఏమో అనుకున్నరు. ఎమర్జెన్సీ నాటి అణిచివేతలు, నిర్బంధాలు పునరావృతం అవుతాయని ఇప్పుడు స్పష్టమైంది. 7వ గ్యారెంటీగా ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు ఏ గతి పట్టిందో, ఏడో గ్యారెంటీకి అంతకంటే అధ్వాన్నమైన గతి పట్టింది. ప్రశ్నిస్తే అరెస్టులా? నిరుద్యోగులు నిలదీస్తే లాఠీ చార్జీలా? మా భూముల్లో ఫార్మా చిచ్చు పెట్టవద్దన్నందుకు లంబాడీ బిడ్డలపై లాకప్ హింసలా? రైతు చేతులకు బేడీలు వేసి తీసుకు వస్తరా. ఇదేనా ప్రజా పాలన అంటే? ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు చేసే హక్కు తొలగిస్తారా? ఎన్నికలకు ముందేమో ప్రజలారా స్వేచ్ఛగా పోరాడండి అన్ని వర్గాలను రెచ్చగొట్టారు, ఎన్నికలయ్యాక పోరాడే ప్రతి వారినీ చావగొడుతున్నారు. ఫిరాయింపులను నిలదీస్తే ఇండ్లపై దాడులు చేస్తారు. పసిపిల్లలు తమ పుస్తకాలు తీసుకోనివ్వకుండా ఇండ్లు కూలగొడుతారు. లైబ్రరీలో చొరబడి విద్యార్థుల వీపులు వాయగొడుతారు. శాసనసభ బయట ప్రశ్నిస్తే జైళ్లకు పంపిస్తారు. శాసనసభ లోపల ప్రశ్నిస్తే సస్పెండ్ చేసి బయటకు వెళ్లగొడుతుంది ఈ ప్రభుత్వం అంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

ఇక క్రైమ్ రేటు చూస్తే.. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలే కొలమానం. ఈ రోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజు రోజుకీ దిగజారుతున్నాయి. ఈ ఏడాది క్రైం రేటు 24శాతం ఎక్కువగా నమోదైందని మీరు పెట్టుకున్న డీజీపీనే చెబుతున్నారని సభకు హరీశ్‌రావు తెలిపారు.



# తక్కువ వడ్డీకే రుణాలివ్వండి..

## నాబార్డు చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద తగిన విధంగా సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ ని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని కోరారు.

నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ తో పాటు బ్యాంకు ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. తెలంగాణలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అడిగారు.

మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేయడం ద్వారా రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి సహకరించాలని కోరారు.

2 లో

## ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు: కోమటిరెడ్డి

గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు.



## వచ్చే ఏడాది ఇదేరోజుకి

# నక్సల్స్‌ని ఏరేస్తాం



అంతర్గత భద్రత పటిష్టతకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో తీవ్రవాదం, దేశంలో నక్సలిజంతో ఎదురవుతున్న సవాళ్లు, మాదకద్రవ్యాల బెడద, ఈశాన్య ప్రాంతంలోని సమస్యలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో శుక్రవారంనాడు జరిగిన చర్చకు అమిత్‌షా సమాధానమిచ్చారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుందని చెప్పారు. 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించడాన్ని తాము ఒక బాధ్యతగా తీసుకున్నామని చెప్పారు. నక్సలిజం ఒక రాజకీయ సమస్య మాత్రమేనని భావించే వారిని చూస్తే తనకు జాలి కలుగుతుందన్నారు.

2 లో

## పోసానికి బిగ్ రిలీఫ్..



2 లో

## తెలంగాణ ప్రజలకు ఉగాది కానుక.. రేవంత్ సర్కార్ కీలక ప్రకటన..

2 లో

# కూల్చే పనిలో కాంగ్రెస్..

## తూకానికి అమ్మే పనిలో బీజేపీ

## : కేటీఆర్




కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని, ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెట్టరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు.

2 లో

## నేటిమాట

ఇతరులతో పోల్చుకోవడం, ఇతరుల నుంచి ఆశించడం ఈ రెండూ వదిలేస్తే జీవితంలో సగం సమస్యలు దూరమవుతాయి.



-గాంధీజీ

# బుద్ధిమాంద్యం, అజ్ఞానం...

## హరీశ్ రావు వ్యాఖ్యలపై భట్టి తీవ్ర అభ్యంతరం

- సభానాయకుడిని అవమానిస్తున్నారు
- సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వాటిని వెనక్కి తీసుకోవాలన్న సభాపతి
- వాళ్లు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ లో నే రోడ్లేశారు
- కమీషన్లు రావనే బీఆర్ఎస్ హయాంలో రోడ్లు వేయలే
- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మా వికారాబాద్ లో రోడ్లు సక్కగ లేక పిల్లనిస్తలె: స్పీకర్
- కృష్ణా జలాలపై చర్చవద్దు.. నీళ్లకు నీళ్లు పాలకు పాలు చర్చిద్దాం
- శాసన సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



2 లో

## కేసీఆర్ ను తిట్టినా భరిస్తాం కానీ అబద్ధాలు చెప్తే ఊరుకునేది లేదు

## :కవిత హాట్ కామెంట్స్



2 లో

## రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఎర్రర్ కారణంగా.. టెర్రర్‌ను చూపిస్తున్నారు : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఇగ రుణమాం.. అదొక దారుణ విషాద గాథ : హరీశ్‌రావు

ఇగ రుణమాఫీ..అదొక దారుణ విషాద గాథ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్ల మీటింగ్‌లో సంపూర్ణ రుణమాఫీకి కావాల్సింది. 49,500 వేల కోట్లుగా చెప్పారు. ఒక్క సంవత్సరం అవినీతి చేయకుండా కడుపు కట్టుకుంటే 41 వేల కోట్లు ఒక్క దెబ్బకు మాఫీ చేయొచ్చనిఆరోజు చెప్పారు. భట్టి విక్రమార్క గత బడ్జెట్ ప్రసంగంలో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఈ బడ్జెట్ లోనేమో 20 వేల కోట్లు ఇచ్చాం అంటున్నరు. కానీ వాస్తవానికి అది 15, 16 వేల కోట్లు కూడాచేరలేదు. వాస్తవం ఏమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు మధ్య తిరుగుతూనే ఉన్నరు. చివరకు రైతుకు మిగిలింది ఒడువని దు:ఖం, తీరని అప్పు అని హరీశ్‌రావు అన్నారు.

అధ్యక్షా ఇంకా బాగా అర్థం కావాలంటే నా సిద్దిపేట నియోజకవర్గంలో పరిస్థితే ఉదాహరణగా చెబుతా.. బ్యాంకుల్లో అప్పు తీసుకున్న రైతులు 43,363 మంది. రుణమాఫీ అయ్యింది కేవలం 20,514 మంది. రుణమాఫీ కాని రైతులు 22,849. అంటే ఫైనల్ గా రుణమాఫీ అయిన రైతుల సంఖ్య తక్కువ, రుణమాఫీ కాని రైతుల సంఖ్యేఎక్కువ. ఇందులో 2లక్షల లోపు కానివారు 10,212 ఉండటం గమనార్హం. ప్లీజ్ నోట్ దిస్ పాయింట్. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న వారు మీదున్నది కట్టండి. మిగతాది మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆయన మాటలునమ్మి చాలా మంది రైతులుఅప్పు తెచ్చి పైసలు కట్టిన్రు అధ్యక్షా. మా నియోజకవర్గవంలోనిగుర్రాలగొంది గ్రామంలో దమ్మర్ పల్లి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు యూబిఐ బ్యాంకులో ఆగస్టు 30, 2024 నాడు రెండు లక్షల మీదున్న 50వేలు కట్టిండు. నారాయణ రావు పేటకు చెందిన జి సత్తి రెడ్డి అనే రైతు 2.60లక్షల రుణం ఉంటే, మిత్తితో కలిపి యూబిఐ బ్యాంకులో మీద 76 వేలు కట్టిండు. బంజేరుపల్లికి చెందిన మరో రైతు అక్తర్ ఖుస్రో 2 లక్షల 600 అప్పు ఉంటే, మిత్తితో కలిపి మీదున్న 10 వేలు కట్టిండు. వారికి ఈరోజు వరకు కూడా రుణమాఫీ కాలేదు, అప్పులే మీద పడ్డయి. ఇట్లాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి అధ్యక్షా అని హరీశ్‌రావు తెలిపారు.

దయచేసి చేతులు జోడించి ప్రార్థిస్తున్నా.. ఈరోజుకూ వారికి రుణమఫీ కాలేదు, ఎప్పుడు చేస్తారో చెప్పడం లేదు. ఇంత చర్చ ఎందుకు భట్టి గారు.. మీ మధిరకు పోదామా? లేదా మా సిద్దిపేటకు వస్తారా? ఈ రాష్ట్రంలో ఏ ఊరుకు పోదామోమీరే చెప్పండి. సంపూర్ణ రుణమాఫీ జరిగి ఉంటే క్షమాపణలు చెప్పడానికి నేను సిద్ధం? మీరు సిద్ధంగా ఉన్నారా? ఒక్క సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ అవుతుందన్నారు. ఇవాళ కడుపు కట్టుకోనిది ఎవరో, అవినీతికి పాల్పడిందెవరో తెలుస్తున్నది అధ్యక్షా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బుద్ధిమాంద్యం, అజ్ఞానం ..హరీశ్ వ్యాఖ్యలపై భట్టి తీవ్ర అభ్యంతరం

బుద్ధి మాంధ్యం, అజ్ఞానం అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో దుమారం రేపాయి. బడ్జెట్ పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతోందని అన్నారు. దేశమంతా ఆర్థిక మాంద్యం ఉందని అబద్ధాలు చెబుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆర్థిక మాంద్యం తెలంగాణలో ఉందంటున్నారని చెప్పారు. ఆర్థిక మాంద్యం ప్రపంచంలో కాదు.. ప్రభుత్వ పెద్దల బుద్ధిలో మాంద్యం ఉందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో ఆర్థిక వృద్ధి రేటు తగ్గుతోంది. స్టాంప్, రిజిస్ట్రేషన్ ఆదాయం తెలంగాణలో తగ్గింది. తెలంగాణ రైజింగ్ అంటూ ముఖ్యమంత్రి నినాదం ఇస్తున్నారు. తెలంగాణ రైజింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకొని బుద్ధి మాంధ్యం అనే పదాన్ని వాడటం కరెక్టు కాదని, దానిని ఉపసంహరించుకోవాలని, అలా మాట్లాడటం సభ హూందా తనాన్ని తగ్గిస్తుందని చెప్పారు.

దీనికి హరీశ్ రావు స్పందిస్తూ.. 'ముఖ్యమంత్రి గారు బట్టలూడదీసి కొడ్తం అని ఇదే సభలో అంటే వారికి మీరెందుకు చెప్పలేదు' అని ప్రశ్నించారు. 'నేను బుద్ధి మాంద్యం అంటే మీ ఆలోచన విధానంలో తప్పుందీ' అన్న.. అని అన్నారు. అది తప్పయితదా...? వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.! అన్నారు.. హరీశ్ రావు సభలో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ముఖ్యమంత్రిని ఉద్దేశించి కూడా అజ్ఞానం వల్ల అన్నారు. అంటే సీఎంకు జ్ఞానం లేదనా..? మాకెవరికీ జ్ఞానం లేదనా ..? అంటూ ప్రశ్నించారు. సభానాయకుడిని పట్టుకొని మాట్లాడే మాటలు కరెక్టేనా..? అన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఉగాది కానుక.. రేవంత్ సర్కార్ కీలక ప్రకటన..



తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఉగాది సందర్భంగా.. పేదల ఇండ్లల్లో పండుగ వాతావరణం నింపే నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగానే.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఉగాది పండుగ సందర్భంగా.. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

ఉగాది పండుగ రోజు నుంచే.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పండుగ రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది పండుగ రోజున పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మటంపల్లి ఆలయంలో నిర్వహించే పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

కాగా.. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది రోజు నుంచే సన్నబియ్యం పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం స్థలాన్ని కూడా ఎంపిక చేయనున్నామని.. అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

అయితే.. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా.. కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికీ.. ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నారు. అయితే.. ప్రస్తుతం ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున దొడ్డు బియ్యం ఇస్తుండగా.. అవి తినడానికి అనువుగా ఉండడం లేదు. ఈ బియ్యం తీసుకుంటున్న వాళ్లలో 85 శాతం మంది.. వాటిని బయట మార్కెట్‌లో కిలోకు రూ.10 చొప్పున అమ్మేస్తున్నారు. కాగా.. ఆ బియ్యాన్నే.. మరింతగా పాలిష్ చేసి.. సన్న బియ్యంగా మార్చేసి ఎక్కువ రేటుకు బహిరంగ మార్కెట్‌లో అమ్మేస్తుండటం గమనార్హం.

ఈ పరిణామాలన్నింటినీ పరిగణలోకి తీసుకున్న రేవంత్ రెడ్డి సర్కార్.. దొడ్డు బియ్యానికి బదులుగా, అందరూ తినేలా సన్నబియ్యాన్నే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గత కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎట్టకేలకు ఉగాది రోజు ప్రారంభించేందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది.

## వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం

మొదటి పేజీ తరువాయి

'2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గత ప్రభుత్వం నుంచి సంక్రమించిన అనేక సమస్యలు దేశాభివృద్ధికి అవరోధాలుగా నిలిచాయి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు. వీటిలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, లెఫ్టిస్ట్ ఇన్‌సర్జెన్సీ, ఈశాన్య ప్రాంతంలో చొరబాట్లు వంటివి ఉన్నాయి. ఈ మూడు అంశాలతో 92,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ మూడింటి బెడద నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది" అని అమిత్‌షా అన్నారు. సరిహద్దులతో పాటు దేశ అంతర్గత భద్రతను పరిరక్షించేందుకు వేలాది మంది రాష్ట్ర పోలీసులు, కేంద్ర పారామిలటరీ జవాన్లు ఆత్మబలిదానాలు చేశారని, వారి సేవలు మరువలేనివని చెప్పారు.

370 అధికరణ రద్దు తర్వాత..

జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను కేంద్రం రద్దు చేసిన తర్వాత ఉగ్రవాదంతో యువకుల ప్రమేయం దాదాపు కనుమరుగైందని చెప్పారు. పదేళ్ల క్రితం టెర్రరిస్టులు మరణిస్తే వారిని కీర్తిస్తూ అంత్యక్రియల ఊరేగింపులు జరిగేవని, ఇప్పుడు టెర్రరిస్టులు హతమైతే వారిని అక్కడికక్కడే పూడ్చిపెడుతున్నారని వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అనుభవిస్తూ వచ్చిన టెర్రరిస్టుల బంధువులను ఉద్యోగాల నుంచి తొలగించి గట్టి సందేశం ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, థియేటర్ల తెరిచి ఉంటున్నాయని, పెట్టుబడులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగిందని చెప్పారు.

ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతానికి పైగా తగ్గాయని అమిత్‌షా చెప్పారు. జి-20 సదస్సు, ముహర్రం ఊరేగింపు జరిగినట్టు వివరించారు. 2019 నుంచి 2024 వరకూ జమ్మూకశ్మీర్‌లో 40,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, 1.51 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించామని, ప్రోత్సాహకరమైన పారిశ్రామిక విధానంతో రూ.12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ.1.1 లక్షల కోట్లు విలువచేసే ఎంఓయూలపై సంతాకలు జరిగాయని అమిత్‌షా వివరించారు.

## ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు: కోమటిరెడ్డి

గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు.

ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు.


## కేసీఆర్ ను తిట్టినా భరిస్తాం కానీ అబద్ధాలు చెప్తే ఊరుకునేది లేదు: కవిత హాట్ కామెంట్స్

రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టన 2025-26 వార్షిక బడ్జెట్ కాంగ్రెస్ మార్క్ కరప్షన్ కు, కాంగ్రెస్ మార్క్ కన్నింగ్నెస్ కు ఫర్ఫెక్ట్ బ్లాక్ అండ్ వైట్ ప్రూఫ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్ర అప్పుల విషయంలో పదే పదే అద్భుతంగా అబద్దాలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవాలో రేపో గిన్నిస్ రికార్డు ఇచ్చే అవకాశం ఉందన్నారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా ఇవాళ శాసనమండలిలో మాట్లాడిన కవిత మన దేశమే సెంటిమెంట్ కంట్రీ. రాష్ట్రానికి చోదక శక్తిగా ఉండాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేషనల్ మీడియాలో కూర్చుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అబద్ధాలు చెబుతూ తెలంగాణ పరువు తీస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందంటే ప్రజల గుండె గుబేలుమనదా? ఈ రాష్ట్రానికి వచ్చే ఇన్వెస్టర్లను నమ్మకం కలిగించేందుకు కేసీఆర్ ధనిక రాష్ట్రం అని చెప్పారన్నారు. నెలకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు చేయలకేపోతున్నానని సీఎం అంటున్నారు. క్యాపిటల్ ఎక్సపెండేచర్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొలి సంవత్సరం కాలంలో మొత్తం రూ.33,087 కోట్లు ఖర్చు చేసింది. అంటే నెలకు రూ. 2,750కోట్లు ఖర్చు చేశారు. ముఖ్యమంత్రికి తెలిసి కూడా కేవలం బీఆర్ఎస్ ను, కేసీఆర్ ను బద్నాం చేయడానికే నెలకు రూ.500 కోట్లు ఖర్చు చేయలేకపోతున్నామని అబద్ధాలు చెబుతుంటే రాష్ట్రం కోసం పేగులు తెగేదాక కొట్లాడినోళ్లం బాధ అవుతుందన్నారు. ఇది వ్యక్తిగతం కాదు రాష్ట్రానికి సంబంధించిన విషయం అన్నారు. మమ్మల్ని, మా నాయకుడిని తిడితే పడుతాం కానీ రాష్ట్రాన్ని అంటే మేము ఊరుకోమన్నారు.

కాంగ్రెస్ ప్రాధాన్యత రంగమేది?:

కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని మా నాయకుడు కేసీఆర్ ఇచ్చిన సూచనతో గత బడ్జెట్ పై ప్రభుత్వాన్ని పెద్దగా మేము విమర్శించలేదని కానీ రెండో బడ్జెట్ వచ్చేసరికి భరువు బాధ్యత ఎత్తుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంటుందని అన్నారు. మొదటి బడ్జెట్ లో కేసీఆర్ ను తిట్టి రెండో బడ్జెట్ లోనూ కేసీఆర్ నే తిడతామంటే ప్రజలు మెచ్చరన్నారు. మీ తిట్లతో పార్టీగా మాకు వచ్చే నష్టమేమి లేదు. మీరెన్ని తిట్లు తిట్టినా మీ మీద పోరాటం చేసే మేము తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ఏదైనా ఓ రంగాన్ని తమ ప్రాధాన్యత రంగంగా ఎంచుకుంటుంది. కానీ ఈ బడ్జెట్ చూస్తుంటే ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యత రంగం అనేది ఏది లేదని అర్థం అవుతున్నదని విమర్శించారు. తెలంగాణ వచ్చిన మొదటి సంవత్సరంలో కేసీఆర్ రూరల్ ఎకానమీ రిచార్జ్ చేయడం కోసం సంక్షేమం ద్వారా ప్రజలు డబ్బులు ఇచ్చారు. వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు ప్రధాన్యత ఇచ్చారు. దాంతో సంపద సృష్టి జరిగిందన్నారు. ఆ తర్వాత ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ఎలాంటి విజన్ లేదని అడిగినవాళ్లకందరికి ఎంతో కొంతా ఇచ్చుకుంటూ పోతే దాంట్లో ప్రభుత్వ ఫోకస్ ఏముందన్నారు.

## ఇక నుంచి నాకు అవి ఇవ్వకండి.. మంత్రి కీలక నిర్ణయం



ప్రముఖులను కలవడానికి వెళ్లినప్పుడు ఎవరైనా బొకేలు, శాలువాలు తీసుకెళ్లడం కామన్. కలిసిన వెంటనే బొకేలతో పలకరించుకోవడం, శాలువాతో సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో శాలువాలు, బొకేలపై తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు నుంచి తనను కలవడానిక వచ్చే వారెవరూ బొకేలు, శాలువాలు తీసుకురావొద్దని చెప్పారు. వందలాది.. వేలాది.. రూపాయలు తనకోసం ఖర్చుపెట్టవద్దని కోరారు. వాటికి పెట్టే పైసల్ని తిండి లేని అభాగ్యులకు ఉపయోగించాలని సూచించారు. ఈ మేరకు అటవీ, దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

అంతకుముందు.. అడవులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఓ వైపు ఉన్న అడవులను సంరక్షించుకుంటూనే, మరోవైపు అటవీ సంపదను పెంచేందుకు సమర్పణ, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని చెప్పారు. ఇందు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నదని అన్నారు.

## కూల్చే పనిలో కాంగ్రెస్.. తూకానికి అమ్మే పనిలో బీజేపీ: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెట్టరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరు. కొత్త పరిశ్రమలు కావాలని అడగరు, ఉన్న పరిశ్రమలను ఉంచాలని అడగరు.

కూల్చే పనిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, తూకానికి అమ్మే పనిలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉన్నాయి. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి.. నాబార్డు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

మొదటి పేజీ తరువాయి

స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను కూడా నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులు మార్చ్ 31 లోగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని చెప్పారు.

కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాబార్డు ఛైర్మన్ ముఖ్యమంత్రితో ప్రస్తావించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## తెలంగాణలో వడగండ్ల వాన

తెలంగాణ లో పలుచోట్ల వర్ష బీభత్సం సృష్టించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం వడగండ్ల వాన కురిసింది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా.. ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుముఖం పట్టాయి. మంచిర్యాల, కొమురంభీం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన భారీ వర్షాలకు పలు చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల మార్కెట్ యార్డ్స్ లో ఉన్న ధాన్యాలు, మొక్కజొన్న, మిర్చి తడిసిపోయాయి. కాగా శని, ఆదివారాల్లో కూడా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు ఏపీ లో కూడా రానున్న రెండు రోజులు తేలికపాటి వర్షాలు కురుస్తాయని, తీరం వెంబడి గంటకు 40-50 కిమీల వేగంతో ఈదురు గాలులు వీయనున్నట్టు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్ళీ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.


## పోసానికి బిగ్ రిలీఫ్..

సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి భారీ ఊరట దక్కింది.. గతంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోసానిపై వివిధ ప్రాంతాల్లో మొత్తం 18 కేసులు నమోదు అయ్యాయి.. అయితే, ఇప్పటికే కొన్ని కేసుల్లో పోసానికి బెయిల్ మంజూరు అయినా.. మరికొన్ని కేసుల్లో రిమాండ్‌లో ఉండడం.. అన్ని కేసులో బెయిట్ దక్కకపోడం.. మరికొన్ని కేసుల్లో 35 (3) %దీఅం% ఫాలో అవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో.. పోసాని జైళ్లలోనే గడపాల్సిన పరిస్థితి వచ్చింది.. అయితే, ఇప్పటి వరకు ఉన్న కేసుల్లో పోసానికి ఊరట లభించింది.. ఇవాళ లేదా రేపు గుంటూరు జిల్లా జైలు నుంచి పోసాని కృష్ణ మురళి విడుదల అయ్యే ఛాన్స్ ఉంది.. ఇవాళ సీఐడీ కేసులో పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు చేసింది గుంటూరు కోర్టు.. దీంతో, ఆయనకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు అయ్యింది..

కాగా, పోసాని కృష్ణ మురళిని ఫిబ్రవరి 26వ తేదీన అరెస్ట్ చేశారు పోలీసులు.. హైదరాబాద్‌లోని రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటున్న పోసానిని ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొదట రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇచ్చి.. ఆ తర్వాత పోసానికి ఏపీకి తీసుకెళ్లారు.. పోసానిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.. 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద ఆయనపై కేసులు పెట్టారు.. అయితే, వైసీపీ హయాంలో ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్‌గా పనిచేసిన పోసాని.. కొన్ని సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను.. వారి కుటుంబ సభ్యులను అసభ్యకరంగా దూషించిన వ్యవహారంలో.. పలు ప్రాంతాల్లో కేసులు నమోదు అయ్యాయి.. పీటీ వారెంట్లపై పలు పీఎస్‌లు, కోర్టులు, జైళ్లను తిరగాల్సిన పరిస్థితి వచ్చిన విషయం విదితమే..

## ఎవరేంటో ప్రజలందరికీ తెలుసు.. సీఎంతో భేటీ తర్వాత హరీష్ రావు షాకింగ్ కామెంట్స్

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో హరీష్ రావు చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అసెంబ్లీ సాక్షిగా 'బడే భాయ్.. చోటే భాయ్'(మోడీ-రేవంత్ రెడ్డి) బంధం బయటపడిందని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం నిధులివ్వకపోయినా ఆర్థిక మంత్రి భట్టి ప్రసంగంలో పల్లెత్తు మాట కూడా అనలేదు. అక్కడే అందరికీ తెలిసిపోయింది.. ఈ రెండు పార్టీలు ఒకటే అని ఆరోపించారు.



బీఆర్ఎస్‌కు కాంగ్రెస్, బీజేపీలు రెండూ సమాన శత్రువులే అని.. ఈ రెండింటితోనూ సమాన దూరం పాటిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. భట్టితో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా కేంద్రాన్ని పల్లెత్తు మాట అనలేదని అన్నారు. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సైతం బడ్జెట్ మీద కంటే.. బీఆర్ఎస్ మీదే ఎక్కువ విమర్శలు చేశారని ఎద్దేవా చేశారు. బీజేపీ - కాంగ్రెస్ కుమ్మక్కై బీఆర్ఎస్ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరెన్ని బుదరజల్లె ప్రయత్నాలు చేసినా.. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుసని అన్నారు.

'బడ్జెట్ చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మీద నేను మాట్లాడినంత గట్టిగా మరెవరూ మాట్లాడలేదు. నా ప్రసంగం మొత్తం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపైనే ఉంది. మహేశ్వర్ రెడ్డి మాత్రం ప్రభుత్వాన్ని కవర్ చేసే ప్రయత్నం చేశారు' అని అన్నారు.

సీఎం రేవంత్‌తో భేటీపై హరీష్ రావు వివరణ:

'సీతాఫల్ మండిలో పెండింగ్‌లో ఉన్నటువంటి SDF నిధుల కోసం నేను, పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశాం. సీతాఫల్ మండిలో హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోటా ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ హయాంలో రూ.32 కోట్లు విడుదల చేశారు. ఎన్నికల కోడ్ రాగానే నిధులు ఆగిపోయాయి. SDF నిధులు విడుదల చేయాలని అడిగేందుకు సీఎం రేవంత్ రెడ్డిని కలిశాము. ఈ విషయంపై వారికి రిప్రజంటేషన్ ఇచ్చాము' అని హరీష్ రావు చెప్పుకొచ్చారు.

### బిక్కేరు వాగు వంతెనను హై లెవల్‌గా నిర్మించాలని

# సిపిఎం పోరుబాట

మోత్కూర్ 21మార్చ్ (క్రాంతిన్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలోని బిక్కేరు వాగు బ్రిడ్జి వద్ద శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ, బిక్కేరు వాగుపై నిర్మితమైన ప్రస్తుత వంతెన 38 సంవత్సరాల క్రితం అప్పటి రామన్నపేట ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కల్వల ప్రభాకర్ రావు, హొంశాఖ మంత్రి మాధవ రెడ్డి చొరవతో నిర్మించబడిందని తెలిపారు.కాలానుగుణంగా వాహనాల రద్దీ పెరగడంతో, ప్రస్తుత వంతెన ప్రమాదకరంగా మారిందన్నారు. వంతెన వెడల్పు తక్కువగా ఉండటంతో రెండు వాహనాలు ఎదురెదురుగా ప్రయాణించేందుకు అవకాశం లేకుండా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పాదాచారులు, రైతులు రాత్రివేళ పోలాలకు వెళ్ళే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ఆధునాతన హై లెవల్ వంతెనను నిర్మించాలని ప్రభుత్వాన్ని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మోత్కూరు టౌన్ నాయకులు కూరపాటి రాములు, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, కూరెళ్ల నరేష్, సావిత్రమ్మ, గుండు లక్ష్మీ, ఎండి తహేర, నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కు గురవుతున్న స్థలాలు

## పట్టించుకోని అధికారులు



కుత్బుల్లాపూర్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని 342 సర్వేనెంబర్ గవర్నమెంట్ సర్వే నెంబర్ దీంట్లో మళ్ళీ కబ్జాలు స్టార్ట్ అయింది మళ్ళీ అధికారులు అమ్ముడుపోతున్నారా లేక నిద్రమత్తులో ఉన్నారా ఎమ్మార్వో ఏం చేస్తున్నారు అసలు ఏం జరుగుతుంది మళ్ళీ ఏదైతే గవర్నమెంట్ ల్యాండ్ ఉందో ఆ ల్యాండ్ కి కలెక్టర్ ఎమ్మార్వో ఎంత అయితే భూమి కాళీ ఉందో అంత భూమికి ఫినిషింగ్ చేయండి అని అన్నారు భూకబ్జా దారుడు అండ్ రౌడీ షీటర్ అబిద్ అనుచరులు శ్యామ్, ఇతరులు కలసి కబ్జాకి పాల్పడుతున్నారు ఇలాంటి వాటిని మళ్లీ జరగకుండా చూడాలని ఇట్లు 125 డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ షఫీ అండ్ అఫ్జల్ కాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ అన్నారు

# యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం

## చేసిన యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్

## సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేత్కర్



మోత్కూర్ 21మార్చ్ (క్రాంతి న్యూస్)మోత్కూర్ ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ మరియు సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ గార్ల రోజుకు ఒక మండలం చొప్పున వెళ్లి ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో గెలుపొందిన మండల అధ్యక్షులను కలిసి వారికి హితబోధ చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని తెలియజేస్తూ ఈరోజు మోత్కూర్ మండలానికి వచ్చిన జిల్లా నాయకులకు మోత్కూర్ మండలంలో పార్టీ స్థితిగతులను వారికి వివరించి తదుపరి వారినీ ఘనంగా సన్మానించి తన కోరిక మేరకు మండలానికి విచ్చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేసిన మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, NSUI మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాటిమట్లలో ప్రజా చైతన్య కళా యాత్ర



మోత్కూర్ 21మార్చ్ (క్రాంతి న్యూస్) ఈ నెల 22న పాటిమట్ల గ్రామంలో జరిగే ప్రజా చైతన్య కళా యాత్రను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య కోరారు.పాటిమట్ల గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రజా నాట్యమండలి కళను సామాజిక మార్పు కోసం ఉపయోగిస్తూ, ప్రజల సమస్యలను కళా రూపంలో ప్రదర్శించి వారిని చైతన్యం చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించే పాలకులకు పాటే పోరాట ఆయుధమని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు ధనబలంతో ఓట్లు కొనుగోలు చేసే నేతలకు బదులు, నిజాయితీగా సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రాజకీయ అవగాహన కల్పించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాల్లో ప్రజా చైతన్య కళా యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ యాత్రలో అభ్యుదయవాదులు, కళాభిమానులు, అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ సమావేశంలో రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, అన్నవరం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెత్కులపల్లె గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



అక్కన్నపేట 21 మార్చి (క్రాంతిన్యూస్ ): ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎం ఎన్ ఆర్ జిఎస్ నిధుల నుండి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని మురికి కాలువలను సిసి రోడ్డులను మంజూరి కొరకు తమ పార్లమెంటు పరిధి గ్రామాలకు నిధులను మంజూరు చేసి పార్లమెంట్ పరిధిలోని గ్రామాలు అభివృద్ధి చెందాలని తాపత్రయంతో తన నిధులనుండి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా ప్రతి బిజెపి కార్యకర్తకు బాధ్యతలు అప్పగించారు అలాగే ఆయా గ్రామాల కార్యకర్తలు బండి సంజయ్ అన్నకి మద్దతు తెలుపుతూ గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని చెప్పడం జరిగింది బండి సంజయ్ ప్రతి గ్రామంలో ఎలక్షన్ టైం లో తిరిగి గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు కాబట్టి ప్రతి గ్రామ పంచాయతీలో రానున్న రోజులలో వారి నిధుల నుండి నిధులు మంజూరు చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తారని సవినయంగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను అక్కన్నపేట మండలం మోత్కుల పల్లె గ్రామానికి పదిలక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగస్వాము లైనటువంటి మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా బండి సంజయ్ కుమార్ అభివృద్ధి నిధులను ప్రత్యేక చొరవతో నిధులను మంజూరు చేయించిన సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు మోత్కులపల్లి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ మడక రవికుమార్ మాట్లాడుతూ మా గ్రామాన్ని పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ దృష్టికి తీసుకుపోయి ఈ నిధులను మంజూరు చేయించిన అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి కి అక్కన్నపేట మండల శాఖ బిజెపి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు గొల్లపల్లి వీరాచారి కర్ణకంటి నరేష్ చెరుకు సంపత్ బిజెపి నాయకులు మోహన్ నాయక్ గూగులోత్ తిరుపతి నాయక్ తీగల శ్రీనివాస్ కశబోయిన సుమన్ గాదే రాజిరెడ్డి తీగల చంద్రం లకుపతి నాయక్ సలెంద్ర తిరుపతి రవీంద్ర చారి మడక అర్జున్ వడ్లురి చంద్రమౌళి వడ్లురి రాజయ్య వడ్లురి వెంకటయ్య వడ్లురి మౌనిక బత్తుల స్వరూప గ్రామ ప్రజలు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# రైతాంగ వ్యతిరేక చర్యలను ఖండించండి




ఖమ్మం, 21 మార్చి (క్రాంతిన్యూస్ ) : రైతాంగ వ్యతిరేక చర్యలను అవలంభిస్తూ న్యాయమైన డిమాండ్ల సాధనకు శాంతియుత మార్గంలో ఆందోళనలు నిర్వహిస్తున్న ఆందోళనా శిబిరాలను ధ్వంసం చేయడం, రైతులను అరెస్టు చేయడాన్ని యావత్ దేశం ఖండించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు కోరారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని మోడీ ప్రభుత్వానికి కూడా పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను అంతకు ముందు బైపాస్రోడ్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ జగత్సింగ్ దలైవాల్ శాంతియుతంగా 56 రోజులు నిరాహారదీక్ష చేస్తే ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి దీక్షను విరమింపచేసిందని గుర్తుచేశారు. శంభూ, కలవరీ ప్రాంతంలో పంజాబ్, హర్యాన ప్రభుత్వాలు హింస్మాతక చర్యలకు పాల్పడి బొల్డోజర్లతో దీక్షా శిబిరాలను ధ్వంసం చేశాయని హేమంతరావు తెలిపారు. నల్లచట్టాల రద్దు హామీనాడే మద్దతుధరపై కూడా హామీ ఇచ్చారని ఇప్పటికి 6 సార్లు చర్చలు జరిపినా మద్దతు ధరుపై ప్రభుత్వం తెల్చలేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభించడంలో అన్ని ప్రభుత్వాలది ఒక్కటే దారి అని శంభూ, కలౌరి ఘటన రుజువు చేసిందన్నారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ పరం చేసే క్రమంలోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. మున్ముందు ఈ ప్రభుత్వానికి రైతాంగ పోరాటాల విలువ ఏమిటో చూపాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన గత ప్రభుత్వాలు ఏమయ్యాయో ఇప్పటి పాలకులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వెంకటేశ్వర్లు, బానోత్ రామ్కోటి, ఏలూరి ర్సయ్య, పోటు పూర్ణచంద్రావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్, 21 మార్చి ( క్రాంతిన్యూస్ ): మెదక్ పట్టణం 13 వ వార్డ్ ద్వారకా నగర్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామిని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి శు క్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. తన మనవడు సుహాన్ష్ రెడ్డి రెండవ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అభయానికి మారు పేరుగా నిలిచే ఆంజనేయస్వామి ఆరాధ్య దైవం అన్నారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో మెదక్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ లు సులోచన ప్రభు రెడ్డి, అకిరెడ్డి. కృష్ణ రెడ్డి, మామిళ్ళ. ఆంజనేయులు, ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, నాయకులు ప్రభు రెడ్డి, లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, కసాపురం. మధు, జుబేర్ అహ్మద్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం

## ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు




హనుమకొండ, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని మహమ్మద్ చోటు బాయ్ ఆధ్వర్యంలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు. రంజాన్ మాసంలోనే కాదుఅనునిత్యం సేవా కార్యక్రమాలుచేసే చోటు బాయ్ ని అభినందించిన ఎమ్మెల్యే. ఈసందర్భంగా హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సహృదయ అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు, సేవాతత్పరుడు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్రనాయకులు మహమ్మద్ చోటు బాయ్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజును కలిశారు ..ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ముస్లింలు చంద్రమాన క్యాలెండర్ ను అనుసరిస్తారు చంద్రమాన క్యాలెండర్ ప్రకారం వచ్చే 9 వ నెలనే రంజాన్ మాసం.రంజాన్ మాసంలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ వ్రాయబడింది.కావున రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు అని అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా రోజు ఉంటూ ఉంటారు రోజు ఉన్న ముస్లింలు రంజాన్ మాసంలో అత్యంత నీతినియమాలతో నిష్టతోకూడిన ఉపవాసదీక్షలో ఉండి అల్లాను ఆరాధిస్తారని తెలిపారు.ఈనెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవనస్రవంతిలో భాగమైమన జాతీయతను,మన సంస్కృతి వికాసానికిదోహదం చేస్తున్నాయి.పండుగ అనేది ఏమతానికి సంబంధించినదైన సరే దానివెనుక ఒకసందేశం దాగిఉంటుందని,పండుగ మానవాళికి హితన్ని బోధిస్తుందని అన్నారు. ముస్లింలు అత్యంతపవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని అన్నారు. అల్లా ప్రబోధించినట్టుగా మన చోటు బాయ్ కూడా అత్యంత దాతృత్వంతో సహృదయ అనే అనాధ వృద్ధాశ్రమం నడపడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు,ఎన్నో దానధర్మాలు చేస్తూ ఎంతో విశ్వాసం నమ్మకంతో ఉండే సహృదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ చోటు బాయ్ ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి,మాజీ సర్పంచ్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుళ్ళ రవి,కాజీపేట మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్,జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎండీ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత,సౌభ్రాతృత్వం కు ప్రతీక రంజాన్



గీసుకొండ, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): రంజాన్ మాసం సందర్భంగా గీసుకొండ మండలములో నీ మచ్చాపూర్ గ్రామములో 2001-22 పదవతరగతి విద్యార్థులు వేల్పుల సురేష్ అధ్వర్యంలో గ్రామం లోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ రంజాన్ మాసం హిందూ ,ముస్లిం ల మధ్య త్యాగం,సహనానికి ప్రతీక అని,సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం ను పెంపొందించే పర్వదినంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమములో ఇమామ్ య%శీ%. డి.ముఫిజ్, అశ్రుఫ్, మైమున్ పాషా,రఫీ,అరసం అనిల్, గటికే నాగ రాజు,మద్రి కుమార స్వామి,దేవుప్లపల్లి రఘునాథ్, పాలడుగుల రాజు,గోనె రాజు,గ్రామస్థులు రమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్



సంగెం, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గవిచర్ల గ్రామంలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ జి.సంధ్యారాణి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

క్రాంతి KR TV
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు పండగే..

## 10 రోజులు ముందే వారికి జీతాలు అకౌంట్‌లలో జమ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు తీపికబురు అందించింది. ఈ మేరకు ఎస్ఎస్ఏ (సమగ్ర శిక్షా అభియాన్) ఉద్యోగులకు ముందస్తు జీతాలు అందించింది. శుక్రవారం నుంచే ప్రభుత్వం మార్చి నెలకు సంబంధించి ఎస్ఎస్ఏ జీతాల చెల్లింపు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన నిధులకు సకాలంలో వాటా ఇవ్వకపోవడంతో నిధులు ఖర్చు చేయని పరిస్థితి ఉంది. ఈ మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని.. అందుకే నిధులు ఖర్చుచేసి, వాటికి సంబంధించిన పత్రాలు కేంద్రానికి సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదల అవుతాయి అంటున్నారు.

అందుకే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో ఈ మేరకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఉద్యోగులకు ముందుగానే జీతాలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో దాదాపు 25 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.. వారికి జీతాలు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తున్నారు. గతంలో జీతాలు సకాలంలో అందక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు నెల పూర్తి కాకుండానే జీతాలు చెల్లిస్తుండడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.. జీతాలను ముందుగా చెల్లిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు రూ.6,200 కోట్ల విడుదలకు ఉత్తర్వులు వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల క్రితం ఆదేశాలు ఇవ్వడంపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ హర్షం చేసింది. సీఎం చంద్రబాబు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ విజయానంద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అలాగే ప్రభుత్వం త్వరలోనే పీఆర్సీ చైర్మన్‌ను కూడా నియమిస్తారని ఆశిస్తున్నామంటున్నారు. గత ప్రభుత్వంలో బకాయిల్ని పెండింగ్ పెట్టారని.. కూటమి ప్రభుత్వం వచ్చాక బకాయిలు, ఇతర సమస్యలపై సీఎంకు వివరించామన్నారు. చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.


# ఏపీ ప్రజలు రెడీగా ఉండండి..

## ఇవాళ రాత్రి 8.30 నుంచి 9.30 మర్చిపోవద్దు

**-ఏపీ ప్రజలకు ముఖ్యమైన గమనిక**

**-నేడు రాత్రి 8.30 నుంచి 9.30 వరకు**

**-ప్రజల ఈ విషయాన్ని మర్చిపోవద్దు**



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యగమనిక.. ఇవాళ రెడీగా ఉండండి. ఇవాళ రాత్రి 8.30 నుంచి 9.30 మధ్య ఈ సంగతి మర్చిపోవద్దు. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. ఇవాళ (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకు ప్రజలందరూ ఇళ్లలో లైట్లు ఆపివేసి 'ఎర్త్ అవర్'ను పాటించాలని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే సంస్థ ఆధ్వర్యంలో పాటిస్తున్న 'ఎర్త్ అవర్'కు అందరూ సహకరించాలి' గవర్నర్ ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. 'వాతావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించడంలో సహాయపడదాము' అన్నారు.

ప్రతి ఏడాది మార్చి నెలలో చివరి శనివారం పర్యావరణం కోసం ఒక గంట పాటు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇవాళ రాత్రి 8:30 నుంచి 9:30 గంటల మధ్య నిర్వహిస్తారు. తెలుగు రాష్టాల ప్రభుత్వాలు మార్చి 22 శనివారం రాత్రి 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు ఒక గంట పాటు అన్ని అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపేయాలని అధికారికంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలందురూ స్వచ్ఛందంగా భాగం కావాలని కోరారు. 2007లో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మరోవైపు 'పీఎం జన్‌మన్ పథకం కింద గిరిజన ప్రాంతాల్లో కొత్తగా 139 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి.. మరో 40 కేంద్రాల మరమ్మతులకు కేంద్రం రూ.20.82 కోట్లు మంజూరు చేసింది. దీన్ని పూర్తి గ్రాంటు రూపంలో ఇటీవల అందించింది. రాష్ట్రంలోని 5 జిల్లాల పరిధిలో ఉండే గిరిజన ప్రాంతాల్లో ఒక్కో కేంద్రాన్ని రూ.15 లక్షలతో నిర్మించనున్నారు. ఆదివాసీ గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటి నిర్మాణానికి ప్రాధాన్యమిస్తారు. ఈ మేరకు భవనాల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది' అని ఒక ప్రకటనలో తెలిపారు.

అంతేకాదు 'రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒకేసారి భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 948 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఇటీవల గుర్తించింది. వెంటనే వాటి భర్తీ ప్రక్రియ ప్రారంభించాలి. వీటి నియామకానికి సంబంధించి రెండు రోజుల్లో జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ చేస్తాం' అని జిల్లా అధికారులను మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అసంఘటిత, భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం సిద్ధమైంది. కార్మికుల వివరాలను నమోదు చేసేందుకు ఆన్‌లైన్‌లో చాలా ఈజీగా రిజిస్ట్రేషన్లు చేసేలా కొత్త విధానాన్ని తీసుకొస్తోంది. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను తీసుకొచ్చింది. కార్మికుల ఇళ్ల దగ్గరే వివరాలు నమోదు చేయొచ్చు. 'భవన నిర్మాణ కార్మికుల వివరాల నమోదుతోపాటు వారికి గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు కార్మికశాఖ ప్రత్యేకంగా యాప్‌ను రూపొందిస్తోంది. ప్రస్తుతం భవన నిర్మాణ కార్మికులు కార్మికశాఖ కార్యాలయాల చుట్టూ తిరిగితే తప్ప రిజిస్టర్ కావడం లేదు. దీంతో వారు ఒకటి, రెండు రోజులు పని కోల్పోవాల్సి వస్తోంది. దీన్ని నివారించి, ఇంటి వద్ద నుంచే రిజిస్టర్ చేసుకోవడంతోపాటు గుర్తింపు కార్డు పొందేలా ఈ యాప్‌ను తీసుకొస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు ఈ యాప్‌లో అడిగిన వివరాలు అందిస్తే ఆటోమేటిక్‌గా గుర్తింపు కార్డు జారీ అవుతుంది' అని తెలిపారు.

# వాతావరణశాఖ చల్లని కబురు..

**-ఈ జిల్లాల్లో నాలుగు రోజులు వర్షాలు**

**-ఏపీకి వాతావరణవాఖ చల్లని కబురు**

**-నాలుగు రోజుల పాటూ వర్షాలు**

**-అక్కడక్కడా పిడిగులు పడతాయి**



ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణశాఖ. రాబోయే రాష్ట్రంలో నాలుగు రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలకు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పలు జిల్లాల్లో పిడుగులతోపాటు గంటకు 30 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయి అంటున్నారు. ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి ఉంటుందని.. ఈ వర్షాలతో కొద్దిరోజులుగా వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలగనుంది.

'శనివారం (22-03-25) శ్రీకాకుళం జిల్లా-6,విజయనగరం-7, పార్వతీపురం మన్యం-5 మండలాల్లో (18) వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వడగాల్పులు వీచే మండలాలు (18). శుక్రవారం నంద్యాల జిల్లా చాగలమర్రి లో 40.9 డిగ్రీలు, కర్నూలు జిల్లా కోసిగిలో 40.6 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా నాతవరంలో 40.2 డిగ్రీలు, కడప జిల్లా ఒంటిమిట్ట, అన్నమయ్య జిల్లా గాదెలలో 40.1 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు, అలాగే 28 మండలాల్లో వడగాల్పులు వీచాయి' అని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

మరోవైపు ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ఏర్పడిన ద్రోణి బలహీన పడిందని చెబుతున్నారు. రాష్ట్రంలో నైరుతి దిశగా గాలులు వీస్తుండటంతో రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల్లో వాతావరణం మారుతుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, పిడుగులు ఉరుములతో కూడిన వానలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పలు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు, ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఇటు తెలంగాణలో సైతం వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం రాత్రి హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. తెలంగాణలో మార్చి 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటువర్షాలు కురుస్తాయంటున్నారు. తెలంగాణలో వానలతో ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు.

# ఏపీ డ్రైవర్‌పై బెంగళూరులో దాడి..

## పిడిగుద్దులు కురిపించిన కర్ణాటక డ్రైవర్..

ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ మీద కర్ణాటకలో దాడి జరిగింది. కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్.. ఏపీ డ్రైవర్ మీద విచక్షణారహితంగా దాడి చేశాడు. బెంగళూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖంపై పిడుగుద్దులు కురిపిస్తూ, కిందపడేసి కాళ్లతో తన్నుతూ ఏ మాత్రం కనికరం లేకుండా కర్ణాటక డ్రైవర్ ప్రవర్తించాడు. ఏపీ డ్రైవర్ బాధతో ఆర్తనాదాలు చేస్తున్నా కూడా పట్టించుకోకుండా.. కర్ణాటక డ్రైవర్ పిడిగుద్దులు కురిపించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే అసలు ఏం జరిగిందనే వివరాల్లోకి వెళ్తే..

ఎన్ఆర్ఎస్ రెడ్డి అనే వ్యక్తి వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డ్యూటీలో భాగంగా ఎన్ఆర్ఎస్ రెడ్డి గురువారం బస్సు తోలుకుంటూ బెంగళూరుకు వెళ్లారు. బెంగళూరులో బస్ పార్కింగ్ విషయంలో కర్ణాటక డ్రైవర్‌కు ఎన్ఆర్ఎస్ రెడ్డికి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలోనే రెడ్డిపై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు కురిపిస్తూ విచక్షణారహితంగా దాడి చేశాడు. బాధతో ఏపీ డ్రైవర్ ఎన్ఆర్ఎస్ రెడ్డి కేకలు వేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా చితకబాదాడు. సోషల్ మీడియాలో ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.

కర్ణాటకలో ఏపీ డ్రైవర్ మీద దాడి జరగటంతో ఏపీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలు మండిపడ్డాయి. తక్షణమే కర్ణాటక డ్రైవర్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. అటు ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం కూడా ఈ విషయమై సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై కర్ణాటక ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో కర్ణాటక ఆర్టీసీ అధికారులు దాడి చేసిన కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేశారు. అలాగే ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని బెంగళూరులోని ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిని ఉన్నతాధికారులు ఆదేశించారు.

మరోవైపు ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్ మీద కర్ణాటక డ్రైవర్ దాడి చేసిన వ్యవహారంపై ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. దాడిలో గాయపడిన ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్నేహపూర్వక వాతావరణంలో పనిచేయాలని, సంయమనంతో వ్యవహరించాలని ఉద్యోగులకు సూచించారు.

అలాగే ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ సైతం స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరిపాలని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కొనకళ్ల నారాయణ ఆదేశించారు. అటు బెంగళూరు బస్టాండులోని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, కర్ణాటక ఆర్టీసీ అధికారులతో కలిసి ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేశారు. కర్ణాటక డ్రైవర్‌దే తప్పని ప్రాథమికంగా నిర్ధారించారు.



# శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు..

శ్రీశైలం : ఉగాది మహోత్సవాలకు శ్రీశైలంలో విస్తృతంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మార్చి 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఉగాది మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు విశాలమైన తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను వరకు తాత్కాలిక పైప్‌లైన్ ద్వారా మంచినీరు అందజేస్తున్నట్లు తెలిపారు.



# ఏపీలో విద్యార్థులకు సూపర్ న్యూస్..

## అకౌంట్‌లలో డబ్బులు జమ, వారిపై కఠిన చర్యలు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధుల్ని విడుదల చేసింది. ఈ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి రూ.600 కోట్లు విడుదల చేసినట్లు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. త్వరలోనే మిగిలిన రూ.400 కోట్లను త్వరలోనే విడుదల చేస్తామని.. ప్రభుత్వం మరోసారి విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించడంలో నిబద్ధతను నిరూపించుకుందన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటికే రూ.788 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఇప్పుడు మరోసారి రూ.600 కోట్లు విడుదల చేసింది.

గతంలో దశలవారీగా ఫీజుల బకాయిలను కూడా చెల్లిస్తామని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. ఫీజుల కోసం విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేయకూడదు అన్నారు. అలాగే విద్యార్థుల్ని తరగతులకు హాజరుకాకుండా నిరోధించడంతో పాటుగా హాల్ టికెట్లు నిలిపివేయడం, పరీక్షలు రాయనీయకుండా అడ్డుపడడం వంటి చర్యలకు దిగితే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ నిధుల్ని కాలేజీ అకౌంట్‌కు జమ చేస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో జమ చేస్తున్నారు. ఈ విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది.

'గ్రూప్-1 ప్రధాన పరీక్షకు సంబంధించి ఐచ్ఛికాల మార్పుపై అభ్యర్థులకు ఏపీపీఎస్సీ మరోసారి అవకాశం కల్పించింది. పరీక్ష రాసే మాధ్యమం, పోస్టులు, జోనల్ ప్రాధాన్యం, పరీక్ష కేంద్రాల మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చింది. వీటిని ఈ నెల 26 నుంచి ఏప్రిల్ 2 వరకు సరిచేసుకోవచ్చు' అని ఓ ప్రకటనలో తెలిపింది. అలాగే 'రాయితీపై 1,736 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా చేసేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల జోనల్ విత్తన సమీక్ష జరిగింది. వేరుసెనగ, వరి, కంది, పెసర, మినుము, రాగి, సజ్జ బ్రీడర్ విత్తనాలను ఏపీకి ఇచ్చేందుకు అధికారులు అంగీకారం తెలిపారు. 2027-28 నాటికి వీటి ద్వారా రైతుస్థాయిలో 3.36 లక్షల క్వింటాళ్ల విత్తనాలను ఉత్పత్తి చేసుకునే వీలుంటుంది' అని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు.



మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...
శనివారం 22 మార్చి 2025

## స్థలవివాదాన్ని పరిష్కరించాలి-పెద్దమోరి అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలి - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్





వరంగల్, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 29 వడివిజన్ పాపయ్యపేట రామన్నపేట ప్రాంతంలో జరుగుతున్న పెద్దమోరి అభివృద్ధిపనులు జరుగుతున్న సందర్భంలో ఇటీవల స్థలవివాదం రావడంతో పనులు నిలిపివేసినట్టు పత్రిక ముఖంగా వార్తరావడంపై స్పందించి. సిపిఎంపార్టీ ఆధ్వర్యంలోజరుగుతున్న ఇంటింటి సర్వేబృందం అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పర్యటించి పరిశీలించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు 29వ డివిజన్ బాధ్యులు అరూరి కుమార్ మాట్లాడుతూ రామన్నపేట పాపయ్యపేట ప్రాంతాలలో అనేక ఏళ్ల తరబడి సమస్యగామారిన పెద్దమోరి అభివృద్ధి పనులు ఆటంకాలకు గురవుతున్న దని, ప్రస్తుతం జరిగేపనులు నిలిపివేయడం సరైనదికాదని, గతంలో పెద్దమోరి పైకప్పు పూర్తిగావేయకుండా సగంలో (రఘునాథ్ కాలనీ వరకే) నిలిపివేసిన పరిస్థితిఉంది మిగిలినపనిని పూర్తి చేసేందుకు ఇటీవల పనులు సాగిస్తున్న సందర్భంగా ఆపక్కన ఉన్నస్థలం విషయంలో వివాదం జరిగినట్టుగా తెలిసినదని దీనికి పూర్తిబాధ్యత మున్సిపల్ అధికారులు వహిస్తూ, స్థలవివాదాన్ని సత్వరమే పరిష్కరించి ముందున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మోరిపనులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి తక్షణంగా పరిష్కరించి.పనులు పూర్తయ్యేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామనితెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి వీరస్వామి, పులిమాటి శివ, డి,కుమార్, సరిత, సక్కుబాయి, రాజమ్మ పి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి –అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి







ఖమ్మం, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 2024-25 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగి%శీ%దని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు.అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 2024-25 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్డి.ఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డి.డి.ఎం సుజిత్ కుమార్,ఎస్బిఐ ఆర్.ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టి.జి.ఎం ఆర్.ఎం విజయ్, ఇంచార్జ్ ఇ.డి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




హనుమకొండ, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా కాజీపేటమండలం కుమ్మరిగూడెం ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పిల్లలను ప్రోత్సహించి అభినందిస్తున్న సామాజికవేత్త నల్లమారిరమేష్ ఆధ్వర్యంలో ప్రతిభచాటిన విద్యార్థినివిద్యార్థులకు సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా పిల్లలు తమతమవిధులను ఒక్కరోజంతా ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి పిల్లలకు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులను సామాజికవేత్త మాజీసర్పంచ్ నల్లమారి రమేష్ అందజేశారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఒక్కరోజు పిల్లలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ప్రతిభను చాటిన ఈ పిల్లలు భవిష్యత్తులో రాణిస్తారనిఅన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం దేవేందర్ టీచర్స్ యం సుధ చైతన్య రమేష్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కల్వకుంట్ల నవత ఉపాధ్యక్షురాలు మాతంగి అవంతిక నార్ల గిరి కల్పన కొలిపాక మంగ ములకల కమల ఓఎస్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## దాడి సత్యవతి వెంకటయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



గీసుకొండ, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): గీసుకొండ మండలంలోని శాయంపేట(హ) గ్రామంలో కి శే దాడి సత్యవతి-వెంకటయ్య(మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం వారి కుమారులు కాంగ్రెస్ నాయకులు దాడి శ్రావణ్- శివ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్ మాజీ ఉప సర్పంచులు జూల చంద్రమోహన్, గాలి భాస్కర్ కారోబార్ కనకచారి సీనియర్ నాయకులు అల్లం అశోక్, మంజుధర్, కొంగర పైడి, అల్లం సుమన్, సుధామళ్ళ పవన్, యూత్ నాయకులు కొంగర హరీష్, తాళ్లపెల్లి మహేష్, మైదాం వినోద్, కొంగర బన్నీ, పొన్నాల మహేందర్ గ్రామస్థులు తాళ్లపెల్లి రాజు, పంజాల శ్రీరామ్, దామెర పాషాలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు



హనుమకొండ, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో (వి ఎల్ ఆర్ )వడ్డీలేని రుణాల గురించి సమావేశం నిర్వహించారు. సాయిపేట గ్రామంలో వడ్డీలేని రుణాలను రెండు వివోలలో 43 సంఘాలకు వచ్చినటువంటి రూపాయల వివరములు - సూర్యోదయ వివో కు 5,95,374 రూపాయలు. శుభోదయ వివో కు 5,64,700 రూపాయలు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం,డీపీఎం,సీసీ రమాదేవి, వివో అధ్యక్షులు, వివో ఏలు,ఎస్ హెచ్ జి లీడర్స్, ఎస్ ఎస్ జి సభ్యులు పాల్గొన్నారు.

## చికెన్ షాప్ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 21 మార్చి (క్రాంతిన్యూస్ .): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ వాసులు ఎండి జాహిద్, కైలాష్ హీల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న చికెన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, సయ్యద్ షఫీ, ఎండి గఫ్ఫార్, అజయ్ , 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ కట్స్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన డివిజన్ అధ్యక్షులు



కుత్బుల్లాపూర్, 21 మార్చి ( క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని శిరిడి హిల్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎండి జహీద్, రాయల్ కట్స్ హెూల్సేల్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, బాలయ్యనగర్ అధ్యక్షులు నగేష్, చిన్న, రవికిరణ్, చికెన్ షాప్ యజమాని జావిద్, తదితరులు పాల్గొన్నారు .

## కిడ్నీల సమస్యతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం. మానవత్వం చాటుకున్న టీ.యూ డబ్ల్యూ.జె(టీ.జే.ఎఫ్)బృందం.



ఖమ్మం, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): గత కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధి సమస్యతో బాధ పడుతున్న ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పేరబోయిన తిరుపతి రావు కు,టీ యూ.డబ్ల్యూ.జె (టీజేఎఫ్) యూనియన్ అండగా నిలిచి మానవత్వం చాటుకుంది. జర్నలిస్టు అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న టయూ.డబ్ల్యూ.జె(టీజేఎఫ్) జర్నలిస్టులబృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి నగర్ లో నివసిస్తున్న తిరుపతి రావు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం జర్నలిస్టు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆరోగ్య పరంగా ఎలాంటిసమస్య వచ్చిన యూనియన్ దృష్టికి తీసుకురావాలని,తక్షణమే పరిష్కరించి అండగా నిలుస్తామని జర్నలిస్టు కుటుంబానికి భరోసా కల్పించారు.అంతే కాకుండా తిరుపతి రావుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితున్ని,పరామర్శించిన వారిలోటీ.యూ.డబ్ల్యూ.జే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వనం నాగయ్య, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ఆర్.టి.వి శేఖర్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, వెంకటకృష్ణ, ఆంథోటీ శ్రీనివాస్,హరీష్, పాశం వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన పానకాలరావు, బాబు, వెంకటేశ్వర రెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి.సి.డబ్ల్యూ నరేష్, అక్షర విక్షణం రమేష్, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.ఫోన్ లో పరామర్శించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ. జర్నలిస్టు తిరుపతి రావు అనారోగ్య పరిస్థితిని జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే స్పందించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడెమీ చైర్మన్, టీ.యూ.డబ్ల్యూ.జె (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు శుక్రవారం తిరుపతి రావు కు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని జర్నలిస్టుకు సూచించారు. ఆరోగ్యసమస్య తీవ్రతరమైన, హాస్పిటల్ వైద్యం విషయం లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాసు సతీష్**




కేసముద్రం, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలకు అండగా ఉంటది గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేషన్ లోన్లు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ సబ్సిడీ లోన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది గత ప్రభుత్వం నిరుద్యోగులను పది సంవత్సరాలు ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులకు అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షల నిర్వహించింది ఫలితాలు వెలుపడ్డాయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలలోనే అనేక ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి పథకాలు దిశగా ముందుకు సాగుతుంది రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువతకు నాలుగు లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుంది ఒక మంచి అవకాశం యువత సద్వినియోగం చేసుకోవాలి సంబంధిత ధ్రువపత్రాలు దరఖాస్తులను సంబంధిత కార్యాలయంలో ఇవ్వగలరు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు సంబంధిత నాయకులకు అధికారులకు ధన్యవాదాలు

## షేర్ NGO ఆధ్వర్యంలో బాలల హక్కులు బాల్య వివాహ చట్టాల పైనఅవగాహనా సదస్సు



ఎల్కతుర్తి 21 మార్చి (క్రాంతిన్యూస్ ) శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో MPPS, ZPHS స్కూల్స్ నందు షేర్ NGO ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలపైన అవగాహనా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో హనంకొండ షేర్ NGO CSM B జగన్ మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గాబాల్యవివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీసంబదించిన చట్టాలను తెల్పి,పిల్లలు ను అన్ని రంగాలలో ముందుఉంచాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొనే విధంగావారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటుచేసుకోవాలి అని, బాలలకు హక్కులను జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందేహక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించివివరించారు.హక్కులకు భంగం కలిగి నప్పుడుబాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్ విజయ మేడంమాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మవద్దు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షేర్ Ngo ప్రతినిది జగన్, అంగన్వాడీ టీచర్ విజయ, వివో CA కవిత, MPPS ఇంచార్జి జాబిన్, ZPHS టీచర్స్, SHG గ్రూప్ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ఇనుగుర్తి, 21 మార్చి (క్రాంతిన్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రక మైన నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి బస్టాండ్ సెంటర్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో బీసీ లకు రాజకీయ,విద్య, ఉద్యోగ, రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, చిన్నాల కట్టయ్య,కొట్టం రాము, కొయ్యడి యాకాంతం,బైరు శ్రీనివాస్, మామిడి జనార్ధన్, సతీష్,మల్లేశం,వీరన్న తదితరులు పాల్గొన్నారు

## గుండె సమస్యలు, షుగర్‌ని తగ్గించే కొబ్బరిపువ్వు

హెల్త్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): కొబ్బరిచెట్టులోని ప్రతి భాగం మనకి ఎలానో ఒకలా ఉపయోగపడుతుంది. కొబ్బరికాయ, కొబ్బరినీరు, కొబ్బరి ఇలా ప్రతి ఒక్క భాగం చాలా మంచిది. అలానే కొబ్బరి పువ్వు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పువ్వులో ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధకులు చెబుతున్నారు. దీంతో ఇప్పుడు కొబ్బరి పువ్వుకి ప్రత్యేక స్థానం ఏర్పడింది. ఈ పువ్వుని ఎక్కడ కనిపించినా చాలా మంది ఎక్కువగా తీసుకుంటూ తింటున్నారు.



కొబ్బరిపువ్వులోని పోషకాలు

కొబ్బరిపువ్వులో విటమిన్ సి ఉంటుంది. ఇది అన్ని శరీర కణజాలా పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు అవసరం. ఇందులో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి అనేక ముఖ్య ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీంతోపాటు ఇందులో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది సాధారణ ప్రేగు కదలికల్ని పెంచి మలబద్ధకాన్ని తగ్గించి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఫ్రీ రాడికల్స్, ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కలి నష్టం నుండి కణాలను రక్షిస్తాయి. వీటితోపాటు కాల్షియం, పాస్ఫరస్, పొటాషియం, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా లాభాలున్నాయి.

షుగర్ తగ్గేందుకు

షుగర్ అనేది దీర్ఘకాలిక సమస్య. కాబట్టి, కొబ్బరి పువ్వు తింటే ఇన్సులిన్ సెన్సేషన్‌ని సంతృప్తి పరిచి నియంత్రిస్తుంది. ఈ పువ్వుని తింటే రక్తంలో చక్కెర తగ్గడమే కాకుండా, బ్రెయిన్, ఎముకలకి చాలా మంచిది. కొబ్బరి పిండిని కూడా మనం వాడొచ్చు. దీనిలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. గోధుమ, మొక్కజొన్న వంటి పిండితో పోలిస్తే ఇందులో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. దీంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. కాబట్టి, షుగర్ ఉన్నవారికి చాలా మంచిది.

ప్రెగ్నెన్సీలో..

కొబ్బరిని పువ్వుని తీసుకోవడం వల్ల గర్భాశయ శుభ్రతకి మంచిది. గర్భధారణ సమయంలో గర్భాశయ ఆరోగయానికి చాలా మంచిది. వెన్నునొప్పి కూడా తగ్గుతుంది. ప్రెగ్నెన్సీలో వచ్చే వెన్నునొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, కొబ్బరిపూలలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. దీని కారణంగా జీర్ణక్రియ మెరుగవుతుంది. చర్మం, జుట్టుని కూడా చక్కగా, అందంగా చేస్తుంది. గర్భధారణ టైమ్‌లో వచ్చే హార్మోన్ల మార్పుల కారణంగా వచ్చే జుట్టు, చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.కొబ్బరిపూలలో సంతానోత్పత్తిని పెంచే గుణాలు ఉన్నాయి.

గుండె జబ్బులకి

కొబ్బరిపువ్వులో యాంటీ ఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇందులో ఫైబర్, పొటాషియంలు ఉంటాయి కొబ్బరి పూలని తినడం వల్ల ఎక్కువ బరువు ఉన్నవారిలో రక్తంలో రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అధిక రక్తంలో చక్కెర, అధిక కొలెస్ట్రాల్ రెండూ గుండె జబ్బులకి కారణాలు. కాబట్టి, కొబ్బరిని తింటే ఈ రెండూ కూడా పరిష్కారమవుతాయి.

బరువు తగ్గేందుకు

కొబ్బరిలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల వెయిట్ మేనేజ్‌మెంట్‌లో హెల్ప్ అవుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కొబ్బరి పువ్వులోని పుప్పొడి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీంతోపాటు కొబ్బరి నీరు కడుపుని చల్లబరుస్తుంది. గ్యాస్ట్రిక్, ఇతర సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్రాశయాన్ని క్లీన్ చేస్తుంది. కొబ్బరినీరు మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. మూత్ర ఫ్రీక్వెన్సీని పెంచుతుంది. దీంతో సహజంగా వ్యాధికారక క్రిములను బయటికి పంపుతుంది.

క్యాన్సర్ కణాలకి వ్యతిరేకంగా

కొబ్బరిపువ్వులోని గుణాలు క్యాన్సర్ కణాలను ప్రేరేపించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గిస్తుంది. కాబట్టి, క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గించుకోవచ్చు. అదే విధంగా, కొంతమంది ఆడవారికి పీరియడ్స్ టైమ్‌లో చాలా సమస్యలొస్తాయి. వాటిని దూరం చేయడానికి కొబ్బరి పువ్వు హెల్ప్ చేస్తుంది. రక్తస్రావాన్ని సరిచేస్తుంది. శరీర వేడి తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఈ కొబ్బరి పువ్వు తింటే థైరాయిడ్ కూడా తగ్గుతుంది.

## కూరల్లో వేసే ఇంగువతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

హెల్త్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): చాలా మంది కూరల్లో పోపు వేసేటప్పుడు లేదా కూరలు వండేటప్పుడు అందులో ఇంగువను వేస్తుంటారు. ఇంగువను వేస్తే కూరలకు చక్కని రుచి వస్తుంది. ముఖ్యంగా ఇంగువ వేసి తయారు చేసే చింత పండు పులిహోర ఎంతో రుచిగా ఉంటుంది. ఆలయాల్లోనూ ఇలాగే పులిహోరను వండి ప్రసాదంలా పెడతారు. అయితే ఆయుర్వేద ప్రకారం వాస్తవానికి ఇంగువతో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కేవలం కూరల్లో వేసే పదార్థంగానే కాదు, ఇది మనకు ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఇంగువను పలు రకాలుగా ఉపయోగించడం వల్ల పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇంగువ కూరలకు మంచి రుచి, వాసనను అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది.



భాష ఏదైనా ఆరోగ్య ప్రయోజనాలు మెండు..

ఇంగువను వంటల్లో వేసే సుగంధ ద్రవ్యంగా చెప్పవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇంగువను ఆంగ్లంలో అసఫాటిడా అంటారు. అస అంట పర్షియన్‌లో జిగురు అని, ఫాటిడా అంటే లాటిన్‌లో ఘాటైన గంధక వాసన అని అర్థాలు వస్తాయి. దీనిని ఇండో ఆర్యన్ భాషల్లో హింగ్, హీంగ్ అని కూడా పిలుస్తారు. పర్షియా దేశంలో మొదట వాడబడిన ఇంగువ పచ్చిగా ఉన్నప్పుడు ఘాటైన గంధకపు వాసనను కలిగి ఉంటుంది. వంటల్లో వేసి దీన్ని ఉడికిస్తే మసాలా దినుసు వాసన వస్తుంది. ఇంగువ మొక్కలు ఎక్కువగా ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో పెరుగుతాయి. మన దేశంలోని పంజాబ్, కాశ్మీర్‌లలోనూ ఈ మొక్కలను పెంచుతున్నారు. ఇంగువను సంస్కృతంలో హింగు అంటారు.

అనేక విటమిన్లు, మినరల్స్..

ఇంగువ మొక్క కాండం లేదా వేరు నుంచి తయారవుతుంది. ఇది జిగురులాగా ఉండే ద్రవం. మూడు నెలల్లో తయారైన ద్రవం రాయిలాగా మారుతుంది. ఇది పసుపు రంగులో ఉండి తీవ్రమైన వాసనతో ఉంటుంది. ఇంగువను తెలుగు వారు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇంగువలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. అలాగే ఫాస్ఫరస్, ఐరన్, కెరాటిన్, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ ఎముకలను బలంగా ఉంచుతాయి. ఇంగువను యునాని వైద్యంలో అధికంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదంలోనూ దీన్ని వాడుతారు. ఇంగువను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంగువను గర్భిణీలు తీసుకోరాదు. ఇది గర్భ నిరోధకంగా పనిచేస్తుంది. కానీ మహిళలు వాడవచ్చు. రుతు సమస్యలు పోతాయి.

అనేక సమస్యల నుంచి ఉపశమనం..

బాలింతలు ఇంగువను తింటే పాలు బాగా పడతాయి. అజీర్తి సమస్య ఉన్నవారు కూరల్లో ఇంగువను వాడుతుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. కడుపులో మంట కూడా తగ్గుతుంది. మజ్జిగలో కాస్త ఇంగువ పొడి కలిపి తాగుతున్నా కూడా జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒక టీస్పూన్ తేనెలో కొద్దిగా ఇంగువ, సన్నగా తరిగిన అల్లం ముక్కలను కలిపి తీసుకుంటే గొంతు సమస్యలు తగ్గుతాయి. దగ్గు, జలుబు నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. గ్యాస్ ఇబ్బంది పెట్టినప్పుడు కూడా ఇంగువను తింటే ఫలితం ఉంటుంది. ఇంగువను తరచూ వంటల్లో వాడుతుంటే బీపీ తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. స్త్రీలలో రుతు సమస్యలు తగ్గుతాయి. ఇంగువను రోజూ తింటే వైరల్ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఆస్తమా నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇలా ఇంగువతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## వేసవిలో ఈ ఆహారాలు తిన్నారో.. అంతే సంగతి

హెల్త్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): వేసవిలో తీసుకునే ఆహారాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. లేదంటే లేనిపోని చిక్కుల్లోపడతారు. ఈ సమయంలో వాతావరణం చాలా వేడిగా ఉంటుంది కాబట్టి.. మనం తీసుకునే ఆహారం మన శరీరాన్ని రక్షించుకోవడానికి సహాయపడుతుంది. అందుకే వేసవిలో పుష్కలంగా నీరు తాగాలని చెబుతుంటారు. ఆహారంలో హైడ్రేషన్ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను చేర్చుకోవాలి. అదేవిధంగా వేసవిలో మనం రోజూ తీసుకునే అనేక ఆహారాలు తెలియకుండానే శరీరం నిర్జలీకరణానికి దారితీస్తాయి. అందువల్ల ఉప్పు, మసాలాలు ఎక్కువగా ఉండే ఆహారాలు, అలాగే వేయించిన, డీప్-ఫ్రై చేసిన ఆహారాలు వేసవికి తగినవి కాదని నిపుణులు అంటున్నారు. బదులుగా పుచ్చకాయ, దోసకాయ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి పండ్లు, కూరగాయలను మన ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ముఖ్యంగా వేసవిలో ఈ కింది ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉండటం చాలా మంచిది. అవేంటంటే..

ఉప్పు అధికంగా ఉండే ఆహారాలు

వేసవిలో వీలైనంత వరకు ఉప్పు అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. ఎందుకంటే సోడియం ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో హైడ్రేషన్ తగ్గి డీహైడ్రేషన్ కు దారితీస్తుంది.

వేయించిన ఆహారం

వేసవిలో బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్, చికెన్ ఫ్రైస్, భాజీ వంటి నూనెలో వేయించిన ఆహారాలకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. దీనివల్ల శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. అంతేకాకుండా, ఇటువంటి ఆహారాలు జీర్ణ ప్రక్రియను కూడా ప్రభావితం చేస్తాయి.

కాఫీ

కాఫీ ఎక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి వేసవిలో కాఫీ వినియోగాన్ని పరిమితం చేయడం చాలా మంచిది.

ఊరగాయలు

ఊరగాయలలో సోడియం పుష్కలంగా ఉంటుంది కాబట్టి, వేసవిలో వీలైనంత వరకు వాటిని తినకుండా ఉండటం మంచిది. దీనివల్ల డీహైడ్రేషన్ కూడా వస్తుంది. పైగా ఎక్కువ ఊరగాయలు తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

డ్రై ఫ్రూట్స్

డ్రై ఫ్రూట్స్ పోషకమైనవి అయినప్పటికీ, వేసవిలో వాటి వినియోగాన్ని పరిమితం చేయడం ఉత్తమం. డ్రై ఫ్రూట్స్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి. తద్వారా అసౌకర్యాన్ని కలిగిస్తాయి.



సోడా

సోడా వంటి కార్బోనేటేడ్ పానీయాలు వాటిని పదేపదే తాగాలనే కోరికలను కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో దీన్ని తాగాలనే కోరిక పదే పదే పెరుగుతుంది. కానీ దీని అధిక వినియోగం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అంతేకాకుండా ఇది నిర్జలీకరణానికి కూడా దారితీస్తుంది.

కారంగా ఉండే ఆహారాలు

వేసవిలో వీలైనంత వరకు అతిగా కారంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉండటం కూడా మంచిది. కారంగా ఉండే ఆహారాలలో కనిపించే కాప్సైసిన్ అనే సమ్మేళనం నిర్జలీకరణం, శరీర ఉష్ణోగ్రత పెరుగుదల, అజీర్ణం, అనారోగ్యానికి కారణమవుతుంది.

## ఐపీఎల్ వేలంలో అన్‌సోల్డ్.. కట్ చేస్తే! పంత్ టీమ్‌లోకి ఎంట్రీ?

స్పోర్ట్స్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్-2025 ఆరంభానికి కేవలం ఒక్క రోజు సమయం మాత్రమే మిగిలింది. మార్చి 22న ఈడెన్ గార్డెన్స్ కేకేఆర్-ఆర్సీబీ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ మెగా ఈవెంట్‌కు తెరలేవనుంది. ఈ క్రమంలో మొత్తం పది ఫ్రాంచైజీలు గాయాల కారణంగా దూరమైన ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేసే పనిలో పడ్డాయి.



లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ టీమిండియా వెటరన్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. గాయం కారణంగా ఈ ఏడాది సీజన్‌కు దూరమైన లక్నో పాస్ట్ బౌలర్ మొహ్సిన్ ఖాన్ స్థానంలో శార్దూల్‌ను తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే శార్దూల్ ఠాకూర్ వైజాగ్‌లో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌తో కలిసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఈ టోర్నీలో లక్నో సూపర్ జెయింట్స్ తమ తొలి మ్యాచ్‌లో ఈ నెల 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో శార్దూల్ ఠాకూర్ అమ్ముడు పోలేదు. రూ. 2 కోట్ల బేస్‌ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు.

కానీ ఇప్పుడు మరోసారి అతడికి ఐపీఎల్‌లో భాగమయ్యే అవకాశం లక్నో జట్టు కల్పించింది. కాగా శార్దూల్‌తో ఒప్పందంపై లక్నో ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. శార్దూల్ ఇటీవల జరిగిన హోలీ వేడుకల్లో ఢిల్లీ జట్టు సభ్యులతో కన్పించాడు.

ఐపీఎల్‌లో అదుర్స్..

కాగా ఐపీఎల్‌లో శార్దూల్ ఠాకూర్ మంచి రికార్డు ఉంది. శార్దూల్ 2015లో పంజాబ్ కింగ్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు 95 మ్యాచ్‌లు ఆడిన లార్డ్ ఠాకూర్.. 307 పరుగులతో పాటు 94 వికెట్లు పడగొట్టాడు. 2017 నుంచి అతడు అన్ని ఐపీఎల్ సీజన్లలోనూ ఆడాడు. గతేడాది మెగా వేలానికి ముందు సీఎస్‌కే అతడిని విడిచిపెట్టింది.

వీక్‌గా పేస్ బౌలింగ్ యూనిట్..

కాగా లక్నో సూపర్ జెయింట్స్ పేస్ బౌలింగ్ విభాగం చాలా వీక్‌గా కన్పిస్తోంది. పేస్ అటాక్‌లో భాగంగా ఉన్న ఆకాష్ దీప్, అవేష్ ఖాన్, మయాంక్ యాదవ్ గాయాలతో పోరాడుతున్నారు. వీరూ ఇంకా లక్నో జట్టుతో చేరలేదు. మోహ్సిన్ ఖాన్ అయితే పూర్తిగా ఈ ఏడాది సీజన్‌కే దూరమయ్యాడు. ప్రస్తుతం షెమార్ జోషఫ్, ప్రిన్స్ యాదవ్, రాజవర్ధన్ హంగర్గేకర్ వంటి యువ పేసర్ల లక్నో జట్టులో ఉన్నారు. ఈ నేపథ్యంలో శార్దూల్ ఠాకూర్ లక్నో జట్టుకు కీలకంగా మారే అవకాశముంది.

## 'సెహ్వాగ్ నన్ను అవమానించాడు.. అందుకే మాట్లాడటం మానేశా'

స్పోర్ట్స్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ ముచ్చటగా మూడోసారి పంజాబ్ కింగ్స్‌తో జతకట్టాడు. ఐపీఎల్-2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు మాక్స్‌వెల్ ప్రాతినిథ్యం వహించనున్నాడు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన మెగా వేలంలో రూ. 4.2 కోట్లకు మాక్స్‌వెల్‌ను పంజాబ్ సొంతం చేసుకుంది.



ఇప్పటికే పంజాబ్ జట్టుతో చేరిన మాక్సీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. కాగా మాక్స్‌వెల్ తొలిసారిగా 2014 ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిథ్య వహించాడు. 2014, 2015, 2016 సీజన్లలో మాక్సీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. దీంతో ఈ ఆసీస్ స్టార్ ఐపీఎల్-2017లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే ఆ సీజన్‌లో మాక్స్‌వెల్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ గ్రూపు స్టేజికే పరిమితమైంది.

అప్పటి జట్టు రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయిన పంజాబ్ టీమ్.. లీగ్ స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కేవలం 73 పరుగులకే ఆలౌటై ఘోర ఓటమిని మూట కట్టుకుంది.

అయితే ఆ మ్యాచ్ అనంతరం అప్పటి పంజాబ్ మెంటార్ వీరేంద్ర సెహ్వాగ్‌తో గ్లెన్ మాక్స్‌వెల్‌కు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కాగా తాజాగా మాక్స్‌వెల్.. సెహ్వాగ్‌తో జరిగిన గొడవ గురించి "గ్లెన్ మాక్స్‌వెల్: ది షోమ్యాన్" పుస్తకంలో రాసుకొచ్చాడు. సెహ్వాగ్ అందరూ ముందు తనను అవమానించాడని మాక్స్‌వెల్ చెప్పుకొచ్చాడు.

"మ్యాచ్ ముగిశాక జరిగిన విలేకరుల సమావేశానికి వీరేంద్ర సెహ్వాగ్ హాజరు కావాలని భావించాడు. కానీ ఓటమికి బాధ్యత వహిస్తూ స్వచ్ఛందంగా నేనే ప్రెస్‌కాన్ఫరెన్స్‌కు వెళ్లాను. ఆ తర్వాత హోటల్‌కు వెళ్లేందుకు అందరం కలిసి బస్‌లో కూర్చున్నాము. ఆ సమయంలో నన్ను మా టీమ్ ప్రధాన వాట్సాప్ గ్రూప్ నుండి తొలగించినట్లు గమనించాను.

వెంటనే ఆయనకు మీరు ఒక అభిమానిని కోల్పోయారు అని మెసేజ్ చేశాను. నీలాంటి అభిమాని అవసరం లేదని ఆయన బదులిచ్చాడు. మేము హోటల్‌కు చేరుకునే సమయానికి ఆయన మెసెజ్‌లతో నా ఫోన్ నిండిపోయింది. నిజంగా అతడి ప్రవర్తన నాకు తీవ్ర నిరాశపరిచింది. కెప్టెన్‌గా ఆ మ్యాచ్‌లో నేను విఫలమైనందుకు నిందించాడు.

అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా సెహ్వాగ్‌తో మాట్లాడలేదు" అని తన బుక్‌లో మాక్సీ పేర్కొన్నాడు. ఆ తర్వాత ఓ సారి ఐపీఎల్-2020లో పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. మళ్లీ ఇప్పుడు ఐదేళ్ల తర్వాత పంజాబ్ జట్టుతో మాక్స్‌వెల్ చేరాడు. ఐపీఎల్-18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది.

## భారత్ సిద్ధం! నిర్వహణ కోసం బిడ్ దాఖలు

స్పోర్ట్స్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో ప్రతిష్టాత్మక కామన్వెల్త్ క్రీడలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2030లో జరిగే కామన్వెల్త్ క్రీడల నిర్వహణ కోసం భారత్ అధికారికంగా బిడ్‌ను దాఖలు చేసింది. నిబంధనల ప్రకారం బిడ్‌లో నగరం పేరును కూడా పేర్కొన్నారు.



భారత్‌కు ఈ క్రీడలు నిర్వహించే అవకాశం దక్కితే వాటికి అహ్మదాబాద్ వేదిక అవుతుంది. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఈ ప్రక్రియను పూర్తి చేసిందని కేంద్ర క్రీడా శాఖలోని ఉన్నతాధికారి ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు.

'అవును, మనం 2023 కామన్వెల్త్ క్రీడల నిర్వహణ కోసం పోటీ పడుతున్నాం. భారత్ తరపున ఐఓఏ, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా బిడ్‌ను సమర్పించాయి' అని ఆయన చెప్పారు. నిర్వహణా కమిటీ 'కామన్వెల్త్ స్పోర్ట్' ఈ బిడ్‌ను పరిశీలించిన అనంతరం తదుపరి ప్రక్రియ కోసం పరిగణలోకి తీసుకుంటుంది. 2010లో భారత్‌లో కామన్వెల్త్ క్రీడలకు జరిగాయి.

ప్రధాని నరేంద్ర మోదీ సూచనల ప్రకారం 2036 ఒలింపిక్స్‌ను కూడా మన దేశంలో నిర్వహించాలనే యోచన ఉంది. ఇందు కోసం కూడా ప్రాథమికంగా ప్రయత్నాలు మొదలయ్యాయి. దానికి ముందు సన్నాహకంగా ఈ కామన్వెల్త్ క్రీడల నిర్వహణతో తమ స్థాయిని ప్రదర్శించాలని భారత్ భావిస్తోంది.

ఆసియా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు భారత్ ఆతిథ్యం

ఆరేళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు ఆసియా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు అహ్మదాబాద్‌లోని నరన్‌పురా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక కానుంది. జపాన్, దక్షిణ కొరియా, చైనా తదితర దేశాల నుంచి మేటి స్విమ్మర్లు ఈ మెగా ఈవెంట్‌కు వచ్చే అవకాశముంది.

'గుజరాత్ ప్రభుత్వం, ఆసియా అక్వాటిక్స్ నుంచి ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు ఆమోదం లభించింది. వచ్చే నెలలో ఎంఓయూ కూడా జరుగుతుంది' అని భారత స్విమ్మింగ్ సమాఖ్య సెక్రటరీ జనరల్ మోనల్ చోక్సీ తెలిపారు.

చివరిసారి భారత్ 2019లో ఆసియా ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. ఆసియా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్విమ్మింగ్, డైవింగ్, ఆర్టిస్టిక్ స్విమ్మింగ్, వాటర్ పోలో ఈవెంట్స్‌ను నిర్వహిస్తారు.

## ఐవోసీ చీఫ్‌గా క్రిస్టీ..

### తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు

స్పోర్ట్స్ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ):అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) కొత్త శకం ఆరంభం కాబోతున్నది. జింబాబ్వేకు చెందిన రెండు సార్లు ఒలింపిక్స్ స్వర్ణ విజేత క్రిస్టీ కోవెంట్రీ ఐవోసీ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైంది. గురువారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో క్రిస్టీ



విజయానికి అవసరమైన 49 ఓట్లు దక్కించుకుని విజేతగా నిలిచింది. దీంతో 131 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఐవోసీలో తొలి మహిళా అధ్యక్షురాలిగా క్రిస్టీ కోవెంట్రీ అరుదైన ఘనత సొంతం చేసుకుంది.

మొత్తం 97 మంది ఐవోసీ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, జువాన్ అంటానియో సమరంచ్‌కు 28 ఓట్లు, సెబాస్టియన్ కో 8 ఓట్లతో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 12 ఏండ్ల పాటు ఐవోసీ బాస్‌గా వ్యవహరించిన థామస్ బాచ్ స్థానంలో క్రిస్టీ కోవెంట్రీ బాధ్యతలు స్వీకరించనుంది. లాస్‌ఏంజిల్(2028) ఒలింపిక్స్ నిర్వహణతో పాటు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్, మిడిల్‌ఈస్ట్ పోటీపడుతున్న నేపథ్యంలో క్రిస్టీ కీలక సవాళ్లు ఎదుర్కొనే అవకాశముంది.



# చీరకట్టులో రీల్ చూసి ఆరాధ్యని ఎంపిక చేశా

**- రామ్‌గోపాల్ వర్మ**

మూవీ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ):సందేశం ఉందని చెప్పలేను కానీ, 'శారీ' చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారన్నారు దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ. ఆయన మూల కథతో తెరకెక్కిన చిత్రమే 'శారీ'. సత్య యాదు, ఆరాధ్యదేవి ప్రధాన పాత్రలు పోషించారు. గిరికృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. రవిశంకర్ వర్మ నిర్మాత. ఏప్రిల్ 4న తెలుగుతోపాటు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ "ఎవరైనా నేరుగా కలిసినప్పుడు మనం పెద్దగా వాళ్లతో కనెక్ట్ అవ్వలేం. అదే వాట్సాప్ తరహా సామాజిక మాధ్యమాల్లో మాట్లాడుకునేటప్పుడు త్వరగా అభిప్రాయాల్ని పంచుకుంటుంటాం. ఆ క్రమంలో వ్యక్తిగత విషయాల్నీ చెప్పేస్తాం. అలా వ్యక్తిగత విషయాల్ని పంచుకున్నాక చాలా రకాల ఇబ్బందుల్ని ఎదుర్కోవల్సి వస్తుంది. ఆ నేపథ్యంలో రూపొందిన సినిమానే ఇది. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఓ రీల్' చూశాక ఈ సినిమా కోసం ఎంపిక చేశాం" అన్నారు. రాజకీయాలు వేరు, సినిమాలు వేరనీ, ఆంధ్రప్రదేశ్‌లో మా సినిమాకి థియేటర్లు దొరకవని నేను అనుకోవడం లేదన్నారు రామ్‌గోపాల్ వర్మ.

బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారంపై ఆయన స్పందిస్తూ... "నేను నా అకౌంట్స్ నుంచి ఎప్పుడూ ప్రకటనలు చేయలేదు. ఏ సంస్థకి ప్రకటనలు చేసినా, అది న్యాయబద్ధమైన సంస్థనా కాదా అనేది నటులకి తెలియకపోవచ్చు. దానిపై అధికారులు అవగాహన కల్పించాలి. అంతే కానీ, ఉన్నట్టుండి చర్యలు తీసుకోవడం సరికాదు" అన్నారు.

# ఆ సినిమాలు ఓటీటీలో మాత్రమే హిట్ అవుతున్నాయి: సిమ్రత్ కౌర్

మూవీ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): కొన్ని సినిమాలు థియేటర్ కంటే ఓటీటీల్లోనే ఆదరణ సొంతం చేసుకుంటున్నాయని బాలీవుడ్ నటి సిమ్రత్ కౌర్ అన్నారు. ఓటీటీ వల్ల ఇండస్ట్రీకి లాభంతో పాటు నష్టం కూడా ఉందన్నారు. 'యానిమల్', 'గదర్ 2' లాంటి సినిమాలతో పోలిస్తే 12th ఫెయిల్ , లాపతా లేడీస్ కథలు బాగుంటాయని అయినప్పటికీ వాటిని ఎక్కువమంది ప్రేక్షకులు ఓటీటీల్లోనే చూశారని తెలిపారు.

"కొన్ని సినిమాల కథ బాగున్నప్పటికీ ఓటీటీలో వచ్చేవరకు ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. థియేటర్‌లో చూసేవారి కంటే ఓటీటీలో చూసే వారి సంఖ్య పెరుగుతోంది. పెద్ద సినిమాలైతే ఓటీటీ వేదికగా విడుదల చేయాలనే ఆలోచనే దర్శక నిర్మాతలకు రాదు. గతంలో లవ్‌స్టోరీ అయినా.. యాక్షన్ కథైనా ఏదైనా థియేటర్‌లలోనే విడుదలయ్యేవి. ఇప్పుడు ఆ ఆలోచనలు మారిపోయాయి. ప్రేక్షకులు చిన్న సినిమాలను ఓటీటీలోకి వచ్చాక చూడొచ్చనుకుంటున్నారు. అందుకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల ఇండస్ట్రీకి లాభం ఎంత ఉందో.. అంతేమేర నష్టమూ ఉంది"






## ప్రేమికుడి కోసం కృతి పరుగులు

మూవీ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ):తమిళ కథానాయకుడు ధనుష్, కృతి సనన్ జంటగా నటిస్తున్న చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'రాంఝనా', 'అత్రంగీ రే' తర్వాత ధనుష్, ఆనంద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. "ప్రేమ కోసం అబ్బాయిలే ప్రాణాలర్పిస్తారా? కొంతమంది అమ్మాయిలకు కూడా ఆ ధైర్యం ఉంది" అంటూ ఇటీవలే విడుదలైన ఓ వీడియో సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను పరుగులు పెట్టిస్తున్నట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా కొన్ని ఫొటోల్ని పంచుకుంది కృతి. ఇందులో ముక్తి పాత్రలో కనిపించనుందామె. ఈ ఏడాది నవంబరు 28న హిందీ, తమిళ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నారు.

# ఆమె నా ఇంటి గేట్‌ను పెళ్లి చేసుకుంది.. సరదా విషయం పంచుకున్న రణ్‌బీర్

మూవీ న్యూస్,21 మార్చి (క్రాంతిన్యూస్ ): అభిమాన నటీనటుల కోసం ఫ్యాన్స్ చేసే పనులు ఒక్కోసారి భలే ఆకట్టుకుంటాయి. అలాగే హాస్యాస్పదంగానూ ఉంటాయి. హీరో రణ్‌బీర్ కోసం ఓ మహిళా అభిమాని చేసిన పనిని ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె.. తన మొదటి భార్య అని సరదాగా చెప్పారు.




బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. ఈ హీరోకు మహిళా అభిమానులూ ఎక్కువే. గతంలో ఓ మహిళా అభిమాని చేసిన పనిని రణ్‌బీర్ తాజాగా పంచుకున్నారు. రణ్‌బీర్ కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఓ అభిమాని ఈ హీరో ఇంటి గేట్‌ను పెళ్లి చేసుకుందట. "నేను ఓ క్రేజీ విషయం పంచుకోవాలనుకుంటున్నాను. ఓ అమ్మాయి నన్ను బాగా అభిమానించేది. నేను ఊర్లో లేని సమయంలో ఆ అమ్మాయి పురోహితుడిని తీసుకొచ్చి నా ఇంటి గేట్‌ను పెళ్లి చేసుకుందట. గేట్‌కు పువ్వులు, బొట్టు పెట్టింది. నేను ఊరి నుంచి వచ్చిన తర్వాత నా వాచ్‌మెన్ ఈ విషయం చెప్పాడు. దీంతో ఆశ్చర్యానికి గురయ్యాను. ఆమె నా మొదటి భార్య. తనను ఇప్పటివరకూ నేను కలవలేదు. ఆమెను కలిసే రోజు కోసం ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో రణ్‌బీర్ తన భార్య అలియా గురించి మాట్లాడారు. అలియా ఓ అద్భుతమన్నారు. అంతకంటే గొప్ప భాగస్వామి ఉండదన్నారు.

అలియా సినిమాల్లోకి రాకముందు నుంచే రణ్‌బీర్ అంటే ఇష్టం. రణ్‌బీర్ నటనకు పెద్ద అభిమానిగా మారిన అలియా 'రాక్‌స్టార్' అనే సినిమా కార్యక్రమంలో అతడితో తొలిసారి మాట్లాడారు. ఆ పరిచయం కాస్తా స్నేహమైంది. తర్వాత ప్రేమగా మారింది. 2022 ఏప్రిల్ 14న వీళ్లిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు. ప్రస్తుతం బాలీవుడ్ క్యూట్ కపుల్ అనగానే గుర్తొచ్చే జంట రణ్‌బీర్ – అలియానే.

# కంగ్రాట్స్ పెదమామ.. మాకెంతో గర్వంగా ఉంది: సాయిదుర్గా తేజ్

మూవీన్యూస్,21మార్చి (క్రాంతిన్యూస్ ): అగ్ర కథానాయకుడు చిరంజీవి మరో ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు బుధవారం చిరంజీవిని సత్కరించారు. దీనిపై తాజాగా చిరు మేనల్లుడు, నటుడు సాయిదుర్గా తేజ్ స్పందించారు. దీనిపై ఆనందం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "పెదమామకు హృదయపూర్వక అభినందనలు. బ్రిడ్జ్ ఇండియా తరపున జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్న తొలినటుడు ఆయనే కావడం సంతోషంగా ఉంది. యూకే పార్లమెంట్ సభ్యుల సత్కారాన్ని ఆయన అందుకోవడం మాకెంతో గర్వంగా ఉంది. మాలో స్ఫూర్తి నింపుతున్నందుకు ధన్యవాదాలు మామ" అని పేర్కొన్నారు.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com